క్లుప్తంగా

పోలింగ్ బూత్‌ల పరిశీలన



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ పరమేశ్వరన్

గుండాల : గుండాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను శనివారం ఎన్నికల అబ్జర్వర్ పరమేశ్వరన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాలకుమారి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎస్‌ఐ యాకన్న, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, సిబ్బంది దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శనివారం ఎన్నికల అబ్జర్వర్ ప్రహస్ అబ్బష్ తనిఖీ చేశారు. శాంతి భద్రతలు, పోలీస్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ కేశవరెడ్డి, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాహనాల తనిఖీ



చెక్ పోస్టు వద్ద బస్సులో తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ నాగరాజు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ : పట్టణంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించి ప్రతిభ కనబరిచారు. నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన బి.నందిని, బి.నియోజిత, పి.సాత్విక్, కె.జాహ్నవిలు బంగారు పతకాలు, పి.రామ్‌ప్రసాద్ కాంస్య పతాకాన్ని కైవసం చేసుకున్నారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.దీపాజ్యోషి, కోచ్‌లు కె.సైదులు, శివసాయిలు విద్యార్థులను అభినందించారు.

కుమారుడితో సహా తల్లి అదృశ్యం

తుర్కపల్లి: మండలంలోని దయ్యంబండతండాకు చెందిన మహిళ తన మూడేళ్ల కుమారుడితో సహా అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దయ్యంబండతండాకు చెందిన వాంకుడోత్ నర్సింహానాయక్, సరిత భార్యాభర్తలు. వీరికి మూడు సంవత్సరాల వయస్సున్న కుమారుడు ఉన్నాడు. నర్సింహానాయక్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం నర్సింహానాయక్ పని నిమిత్తం తుర్కపల్లి మండల కేంద్రానికి వచ్చి సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లి చూసేసరికి భార్య, కుమారుడు కనిపించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా వారి ఆచూకీ తెలియరాలేదు. దీంతో నర్సింహానాయక్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

లారీపై తెగిపడిన విద్యుత్ వైర్లు

మోత్కూరు : లారీపై విద్యుత్ వైర్లు తెగిపడడంతో షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో డ్రైవర్ అప్రమత్తమై లారీ నుంచి కిందకు దూకడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన మున్సిపాలిటీలోని పోతాయిగడ్డ ప్రాంతంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నార్కట్‌పల్లి నుంచి మోత్కూరుకు ధాన్యం తీసుకొని వెళ్లేందుకు వస్తున్న ఓ లారీ, దాని వెనకాలే ఉన్న డీసీఎంకు దారి ఇవ్వడానికి డ్రైవర్ లారీని సైడ్‌కు దింపాడు. దీంతో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు లారీ పైభాగంలో తగలడంతో షార్ట్‌సర్క్యూట్ అయి వైర్లు తెగి లారీపై పడ్డాయి. దీంతో డ్రైవర్ అప్రమత్తమై లారీ నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఎటువంటి నష్టం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

దేశెట్టి బుచ్చయ్యకు నివాళి

బొమ్మలరామారం : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ దేశెట్టి బుచ్చయ్య వర్ధంతిని శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు దేశెట్టి చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ ముద్దం శ్రీకాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, ప్యారారం రాములు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కోతలే

- బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



ఆలేరురూరల్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత



ఆలేరురూరల్ : గొంగిడి సునీతకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు



యాదగిరిగుట్ట : ఆటో కార్మికులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

ఆలేరురూరల్ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు కోతలేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని కొలనుపాక రాఘవాపురం, రాజానగరం, బైరంనగర్, గుండ్లగూడెం, శివలాల్‌తండా, పటేల్‌గూడెం సోమరాజిబావి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో తండాలను పట్టించుకున్న పాపన పోలేదన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలన్నారు. మరోసారి బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి తనని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, జంగ స్వామి, మావిడాల అంజయ్య, గుండ్లగుడెం సర్పంచ్ ఏసీరెడ్డి మహేందర్‌రెడ్డి, రాఘవాపురం సర్పంచ్ బక్క రాంప్రసాద్, పీఏసీ ఎస్ చైర్మన్ మల్లేషం పాల్గొన్నారు.

పథకాల అమలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

తుర్కపల్లి: సంక్షేమ పథకాల అమలు కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని చోక్లతండ, పెద్దతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సరితరామోజీనాయక్, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, శాగర్ల పరమేశ్‌యాదవ్ భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

గొంగిడి సునీతను గెలిపించాలని ప్రచారం

ఆత్మకూరు(ఎం): బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, సోలిపురం అరుణ నరేందర్‌రెడ్డి, రమేష్ గౌడ్, లింగయ్య పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, సర్పంచ్ దార సైదులు, రామకృష్ణారెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

ఆలేరులో గెలిచేది బీఆర్‌ఎస్సే

యాదగిరిగుట్ట: ఆలేరులో గెలిచేది బీఆర్‌ఎస్ పార్టీనే అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. నియోజకర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు నాయకులు శనివారం ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బొమ్మలరామారం మండలం పెద్దతండా మాజీ సర్పంచ్ కోక్యా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ భానావత్ బిచ్చు నాయక్, గుట్ట విశ్వ బ్రాహ్మణ సంఘం నుంచి చొల్లేరు రవిచారి, కందోజు నర్సింహచారి, రవికిరణ్‌చారి, శ్రీనివాస్‌చారి, జనగాం వినయ్‌చారి, చొల్లేరు నుంచి తోటకూరి రవి, కార్యదర్శి యంబ జనార్దన్, వద్దిగల ప్రదీప్, దుంపల రాకేష్, దొంతిసారం నవీన్, తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం నుంచి సాదల శ్రీకాంత్, మరుక్క అనిల్, మధు, మిర చరణ్, వేముల మల్లేశం, గుండాల మండలం సీతారాంపురం, యాదాద్రి కొండపైకి ఆటోలు నడిపే ఆటో కార్మికులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్



సైదాపురంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

యాదగిరిగుట్ట రూరల్ : అవకాశం ఇస్తే ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడుతూ బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి మోసం చేసిందన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని, వారిని నమ్మవద్దని, కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎన్నికల తర్వాత మళ్లీ బీఆర్‌ఎస్‌లోనే చేరుతారని అన్నారు. ఆలేరు ప్రాంతంలో ప్రతీ ఒక్కరికి విద్యా వైద్యం కావాలని, అది బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి పువ్వుగుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేషం, గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య, నేరేళ్ల సంతోష్‌గుప్త పాల్గొన్నారు.

తుర్కపల్లి : బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ గెలిపించాలని కోరుతూ ఆయన తండ్రి మాజీ సర్పంచ్ పడాల చంద్రం శనివారం మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి,మాదాపూర్, ధర్మారం, గొల్లగూడెం, ముల్కలపల్లి, మామిడికుంటతండా, దత్తాయపల్లి, రుస్తాపూర్, గంధమల్ల, వాసాలమర్రి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేశ్, తరుణి శ్రీహరి, బోయిని క్రిష్ణ, బలరాం, మల్లేశం, భాస్కర్, లక్ష్మీ, ఎంకయ్య, ఎంకటయ్య, రాజు, చాంద్‌పాషా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి.. అభివృద్ధి చేస్తా



పత్తి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని మంగమ్మగూడెం శివారులో పత్తి తీస్తున్న కూలీలను కలిసి మాట్లాడారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కూలీలను అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి మోసం చేసిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రచారంలో ఆయన వెంట కూరాకుల వెంకన్న, చిర్రబోయిన హనుమంతు, రాము యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయాలి

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ఆశీర్వదించాలని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నా రు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బుజిలా పురం, కొండగడపతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీటీ రోడ్లు, గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, వీధిదీపాలు, కమ్యూనిటీ భవనాలు, సాగు, తాగు నీరు లాంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా గెలిపించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ఎమ్మెల్యే అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ ఇచ్చి విజయం చేకూర్చాలని కోరారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. యువకుడైన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రెండు పర్యాయాలు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశారని, ఆయనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా దళిత మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు కందుకూరి ప్రశాంత్ బీజేపీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల యాదగిరిరెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నేవూరి ధర్మేందర్‌రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్‌లు ఉప్పల లక్ష్మి, మల్లేషం, పేలపూడి మధు, ఎలుగు శోభ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, మహేందర్, మండల అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్‌చక్రవర్తి, దాసరి తిరుమలేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కర్నాటక కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రకాష్, భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరి రూరల్ : నమాత్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



మాట్లాడుతున్న కర్నాటక ఎమ్మెల్సీ ప్రకాష్, కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



మహిళలకు కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కర్నాటక ఎమ్మెల్సీ ప్రకాష్ బాబన్న హుక్కేరి , కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని అనాజీపురం, నమాత్‌పల్లి, నందనం, నాగిరెడ్డి పల్లి, బొల్లేపల్లి, ఆకుతోట బావి తండా, సూరేపల్లి, పచ్చర్లబోడు తండా, రెడ్డి నాయక్ తండాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకా లను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి గిరిజనుల అభివృద్ధి కోసం చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలిచి ఒక్కసారి కూడా అసెంబ్లీలో సమస్యలపై మాట్లాడలేదన్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలు మరువలేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్, సీపీఐ నాయకుడు యేశాల అశోక్, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎల్లంల శాలిని జంగయ్య, మట్ట శారద శంకర్ బాబు, నానం కృష్ణా గౌడ్, చిక్కుల వెంకటేష్, నుచ్చు నాగయ్య, మైలారం వెంకట్, ఎడ్ల శ్రీనివాస్, మొడేపు శ్రీనివాస్, రావి సురేందర్ రెడ్డి, కొండాపురం గణేష్, మొలుగు లక్ష్మయ్య, పాక వెంకటేష్, సత్యనారాయణ పలువురు నాయకుతదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పల్లెర్ల సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కంచెనపల్లి, వర్కట్‌పల్లి, వేములకొండలో స్థానిక నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక జానకీరాములు, మస్కు నర్సింహ, రేసు బుచ్చిరెడ్డి, డేగల అంజయ్య, ఈరపాక నరేష్, నీరజ, రాములు, రసూల్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని సీతావానిగూడెంలో కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ గ్యారంటీ స్కీంలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు గునిగంటి రమేశ్, మచ్చ శేఖర్‌యాదవ్, సామల సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి మద్దతు

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శనివారం తీన్మార్ మల్లన్న టీం జిల్లా కమిటీ సభ్యులు తమ మద్దతు తెలిపారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. మద్దతు తెలిపిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుద్ధుల సునీత, నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, మండల అధ్యక్షుడు నాగిరెడ్డి ఉన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



భువనగిరి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి : పట్టణంలోని 6, 8వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీల యువకులు శనివారం భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో స్థానికంగా బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు స్వామి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, భవానీప్రసాద్, ఊదరి సతీష్, సురేష్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

వలిగొండ : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పైళ్ల వనిత శనివారం మండలంలోని వేములకొండలో, వెంకటాపురంలో, ముద్దాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ వెంకట్ రెడ్డి, బోడ లక్ష్మమ్మ బాలయ్య, ఉప్పల్ రెడ్డి, కొత్త నర్సింహ, సామ రాంరెడ్డి, ఆకుల వెంకన్న, జనార్దన్ రెడ్డి, వాకిటి గంగిరెడ్డి, నాగేష్, ధర్మారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కూతురు పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పీటీసీ సబ్బురు బీరు మల్లయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అబ్బాగాని వెంకట్ గౌడ్, సిల్వేరు యేసు, సిల్వేరు మధు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మరోసారి పైళ్ల శేఖర్‌రెడ్డిని ఆదరించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ దేవరాయ కుమార్, బీఆర్‌ఎస్‌పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, నాయకులు తడక రమేశ్, వనం యశ్వంత్, గుంటోజు విజయ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో భక్తుల కోలాహలం



- ఒకే రోజు వ్రతాలు ఆచరించిన 663 జంటలు

యాదగిరిగుట్ట: యాదాద్రీశుడి సన్నిధిలో భక్తుల కోలాహలం నెలకొంది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ మండపంలో శనివారం ఒక్క రోజే 663 జంటలు సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. రూ.5,30,400 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. వ్రత పూజలతో శివకేశవుల సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఇక కొండపైన భక్తులు కార్తీక దీపారాధన చేశారు.

గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలి



భువనగిరి రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణంలోని గంజ్ ఏరియాలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో చందమహేందర్ గుప్తా, రత్నపురం బలరాం, ఉమాశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎస్ తిమ్మాపురం గ్రామంలో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం గూడూరు నారాయణ రెడ్డి యువసేన అధ్యక్షుడు వల్దాస్ రాజ్ కాళభైరవ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పిన్నం నారాయణ, తోటకూర నవీన్, కుషంగల ప్రభాకర్, బాలు, ఉడుత వీరాస్వామి, వల్లందాస్ గండయ్య , బాలకృష్ణ, శ్రీశైలం, భాను, మల్లేష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.


రఘునాథపురంలో సీఆర్‌పీఎఫ్ బలగాల ఫ్లాగ్‌మార్చ్



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను శనివారం పోలీస్ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ బలగాలతో గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అనుమానిత వ్యక్తులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ అంటూ మోసం చేసిన బీజేపీకి.. వర్గీకరణ చేపట్టకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకటేష్ అన్నారు. శనివారం ఆలేరు నియోజకర్గ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగించాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం అన్నారు. మాదిగల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్న బీఆర్‌ఎస్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కో ఇన్‌చార్జ్ గ్యాదపాక మల్లేష్, రాష్ట్ర నాయకులు గంగపురం రాములు, అందె సుధాకర్, ప్రభాకర్, పరశరాములు, కృష్ణ, మీసాల ఉప్పలయ్య, ఎర్ర విజయ్, ఉప్పలయ్య, రవి, అజయ్, సతీష్, సాయి బాబాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే బీఆర్‌ఎస్ మూడు ముక్కలే

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీఆర్‌ఎస్ మూడు ముక్కలవుతుందని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి సంస్థాన్ నారాయణపురంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో నన్ను ఓడించడానికి వంద మంది ఎమ్మెల్యేలతో, రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసిన 10వేల మెజార్టీ సాధించలేకపోయారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ ఎన్నికల్లో 12 కు 12 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో మేము రాజగోపాల్‌రెడ్డిని ఓడించలేదు బీజేపీ పార్టీని మాత్రమే ఓడించామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ నాయకులు పున్న కైలాస్, ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, భిక్షపతి, నర్సింహ, లక్ష్మణ్, రఘు, భాస్కర్, గాలయ్య, శంకరయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న అక్కెనపల్లి చంద్రమౌళి కుటుంబానికి శనివారం స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలరాజు రూ.14వేల ఆర్థికసాయం అందజేశారు. సంఘం నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట సంఘం మండల అధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, నాయకులు ఆకవరపు మధుబాబు, దాసోజు విఠలాచార్య, చొల్లేటి పాండురంగాచారి, నాయకులు తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన ఉక్కుర్తి రామచంద్రయ్య, షేక్ కరీంమియాలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి పరామర్శించి చెరో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, మచ్చేంధర్, ఖాసీం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.